వైసీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ఎమ్మెల్సీ దువ్వాడ పిలుపు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైసిపి గెలుపే లక్ష్యంగా ఓ ప్రణాళికాబద్ధంగా కన్వీనర్లు, వాలంటీర్లు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం సంతబొమ్మాలి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో, వాలంటీర్లు కన్వీనర్లు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని 20 సచివాలయ పరిధిలో ఒక్కో సచివాలయానికి ముగ్గురు చొప్పున 60 మంది కన్వీనర్లను ఎంపిక చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ మూడున్నర ఏళ్లలో మండలంలో సుమారు రూ.400 కోట్ల రూపాయలతో, వివిధ సంక్షేమ పథకాల రూపంలో ప్రతి కుటుంబానికి అందజేశామని తెలిపారు. అలాగే నాలుగు వేల కోట్లతో పోర్టు నిర్మిస్తున్నామని, త్వరలో సీఎం చేతులు మీదుగా శంకుస్థాపన చేస్తారని అన్నారు. మేము చేస్తున్న మంచిని ప్రజలకు వివరించేందుకు గడపగడపకు కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఇకపై ప్రతి వాలంటీర్ పరిధిలో, ఇద్దరు గృహ సారధులు నియమిస్తామని తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలోనూ, ఎన్నికల కార్యక్రమంలో పార్టీ తరపున కన్వీనర్లకు, గృహ సారదలకు పూర్తి బాధ్యతలు అప్పగిస్తామని తెలిపారు. మళ్లీ వైసీపీ అధికారంలోకి తెచ్చేందుకు అప్పగించిన బాధ్యతలు వాలంటీర్లు, కన్వీనర్లు, గృహ సారథులు సమన్వయంతో పనిచేయాల న్నారు. తాను ఎప్పుడూ రూపాయి లంచం తీసుకోలేదని దీంతో నాయకులు, కార్యకర్తలు కూడా అవినీతికి తావు లేకుండా పనిచేస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అప్పారావు, జడ్పిటిసి పాల వసంత రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ కెళ్ళి జగన్ నాయకులు (గోవిందరావు), మండల వైసీపీ కన్వీనర్ కోత సతీష్, నక్క భీమారావు, సూరాడ రాజారావు, పరపటి సునీత శ్రీనివాస్ రెడ్డి, ఎన్ని మన్మధరావు, కళింగపట్నం లక్ష్మీ అప్పారావు, దూబ వేణుగోపాల్ రాజ్, బుడ్డ మోహన్ రెడ్డి, దుక్క భూషణ్‌రెడ్డి, నారాయణరావు, మార్పు నాగభూషణ రావు, మోడీ భాస్కర్ రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శ్రీరంగం వీరస్వామి, చింతల రాజులు, జోగి రాములమ్మ, గోరుసు సవరయ్య, బొంగు కొండయ్య, నక్కిట్ల నరేష్, శిమ్మ సోమేశ్వరరావు పాల్గొన్నారు.

లింగాలవలస పాఠశాలలో ట్యాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర-టెక్కలి :టెక్కలి మండలం లింగాలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యం.అనురాధ ఆధ్వర్యంలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎక్స్ ఎంపీపీ సంపత్ రావు రాఘవరావు పాల్గొని విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానము పిల్లలు ఎంతో ఉపయోగపడుతుందని, కార్పొరేట్ కి దీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, అమ్మఒడి, నాడు నేడు ద్వారా పాఠశాల కొత్త రూపుని సంతరించుకున్నాయని, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ ఉమాపతి, ఎస్ఎంసి ఛైర్మన్ జి ప్రభాకర్ రావు, కమలాకర్ మాస్టర్, మాజీ ఎస్ఎంసి ఛైర్మన్ ఆర్. శ్రీనివాస్, శ్రీరామ్మూర్తి, ధర్మారావు, తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు వై.సింహాచలం,సూర్య ప్రకాష్, శైలజ సుభాషిని, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, ఇందుమతి, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు మృతులకు నివాళి

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్:రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అనుభవిస్తున్న బాధలకు విముక్తి కలగాలంటే రాక్షస పాలన పోవాలని, అందుకు ప్రజలను సమా యత్తం చేయడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్ర బాబు నాయుడు నిర్వహించిన సభలో జరిగిన తొక్కిసలాటలో మరణించినవారికి నియోజకవర్గ టీడీపీ యువనాయకులు గొండు శంకర్ నివాళు లర్పించారు. ఈ దుర్ఘటనలో చనిపోయినవారి కుటుంబాలకు మానసిక ధైర్యం ప్రసాదించాలని కోరుతూ విశాఖ-ఎ కాలనీలోని శంకర్ కార్యాలయంలో మౌనం పాటిం చారు. మానవతా హృదయంతో సభని రద్దు చేసి ఒక్కొక్క కుటుం బానికి రూ.10 లక్షలు ఆర్థిక సహాయం, వారి పిల్లలకు ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ సహకారంతో చదివించడానికి తీసుకున్న నిర్ణయం హర్షణీయమని శంకర్ అన్నారు. కార్యక్రమంలో పీ.వీ. రమణ, పాండ్రంకి శంకర్, అంబటి లక్ష్మీరాజ్యం, దొండపాటి నవీన్, రెడ్డి శంకర్, దేవెళ్ల విస్సు, నాగేంద్ర యాదవ్, బుర్రి మధు, రఫీ, వాడాడ నాగేశ్వరరావు, భాషా, నిజాముద్దీన్, మూకళ్ల శ్రీను, కంచు దశరథ, రంధి అప్పలస్వామి, వంచిరెడ్డి అప్పలనాయుడు, భైరి నరేష్, ఎందు రామారావు, లుకలాపు నాగరాజు, కుంచాల ఆదినారాయణ, గురుగుబెల్లి కమలా నాథ్, సెనగల సన్నీ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు : తహసీల్దార్ సరోజిని

విశాలాంధ్ర-మెళియపుట్టి: రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే ప్రక్రియలో భాగంగా ఎక్కడైనా ఎవరైనా మిల్లర్లు నిబంధనలను అతిక్రమిస్తే అటువంటి వారిపై చర్యలు తప్పవని తహసిల్దార్ సరోజినీ అన్నారు. మండలంలో గల చాపర రైతు భరోసా కేంద్రం పరిధిలో నున్న శ్రీ కృష్ణ కామాక్షి మోడ్రన్ రైస్ మిల్లును తాహ సిల్దార్ సరోజినీ మండల వ్యవసాయధికారి దానకర్ణుడుతో కలసి గురువారం నాడు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మిల్లర్ తో తహసిల్దార్ మాట్లాడుతూ మంచి నాణ్యత గల ధాన్యం అందుబాటులో ఉన్నాయని, ధాన్యం దించుకోవడంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మిల్లర్ల సహకరించాలన్నారు.రైస్ మిల్లులలో హమాలీల సంఖ్యను పెంచుకోవాలన్నారు. రానున్న రోజుల్లో మండలంలో విస్తృతంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని దానికనుగుణంగా మిల్లర్లు సైతం అధికారులకు సహకరించాలన్నారు. మిల్లుల యాజమాన్లు మీమీ మిల్లుల బ్యాంకు గ్యారంటీని కూడా పెంచాలని ఈ సందర్భంగా సూచించారు. ఆర్బికే కేంద్రాల్లో పరీక్షించిన ధాన్యము మాత్రమే ప్రాతిపదిగా తీసుకొని మిల్లులలో దించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సరోజినీ తో పాటు వ్యవసాయధికారి దానకర్ణుడు, పిఎసిఎస్ సీఈవో వాసునాయుడు, వీఆర్వో అన్నాజీ, వ్యవసాయ సహాయకులు పల్లవి, సిబ్బంది, రైతులు తదితరులున్నారు.

కాకినాడ ఆదిత్యలో ఘనంగా ఎలక్ట్రానిక్-2కె22

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: నగరంలోని ఎల్ఐసి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఎలక్ట్రానికా 2కె22 ఫెస్ట్ ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆముదాలవలస గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పి శ్రీనివాసరావు,కళాశాల డైరెక్టర్ బి ఎస్ చక్రవర్తి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు. శ్రీనివాస రావు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎలక్ట్రానిక్స్ ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు, ఎలక్ట్రానిక్స్ విభాగం కూడా ఎన్నో విధాలుగా మార్పు చెందిందన్నారు. డైరెక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ రంగంలో ఎన్నో అవకాశాలు మెండుగా ఉన్నాయని వాటిని విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె శివ శంకర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక బయటకు తీయడానికి దోహద పడతాయన్నారు. భవిష్యత్ అంతా ఎలక్ట్రానిక్స్ పై ఆదారపడి ఉంటుందన్నారు. ఫెస్ట్‌లో పిపిటి, టెక్నికల్ క్విజ్, పోస్టర్ ప్రెజెంటేషన్, ప్రాజెక్ట్ పోటీలలో పాల్గొనడానికి వివిధ కళాశాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన వారికీ బహుమతులను ముఖ్య అతిథి అందజేచారు. కార్యక్రమం అనంతరం శ్రీనివాసరావును సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డి.వెంకట అప్పారావు, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి పి.సంతోష్, ల్యాబ్ ఇన్ ఛార్జ్ పి శ్రీనివాసరావు, కళాశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర-ఆమదాలవలస: రహదారి ప్రమాదంలో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు తప్పించబోయి ఢీకొని ఒకరు మృతి చెందారు. గురువారం జరిగిన ఈ సంఘటనలో ఆముదాలవలస మండలానికి కొర్లకోట గ్రామానికి చెందిన గురుగుబెల్లి చక్రధర్ రావు ఆముదాలవలస నుండి కొర్లకోటకు వెళుతున్న సమయంలో అదే మార్గంలో చీమలవలస నుండి వస్తున్న వ్యక్తి ఢీ కొనడంతో చక్రధర్ (41) తలకు బలమైన గాయాలు తగలడంతో మృతి చెందారు. మృతుడికి భార్య పద్మావతి ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. తిరువూరు సెయింట్ టెన్స్ పాఠశాలలో చదువుతున్నారు. మృతి వార్త తెలియడంతో అక్కడికి చేరుకున్న బంధువులు బోరున గెలిపించారు. ఆదుకునే వ్యక్తి అందనంత ఎత్తుకు వెళ్లిపోయారని ఆవేదన చెందారు. మృతుడు రాజకీయపరంగా తిరుగుతూ పార్టీ నాయకుల మన్ననలు పొందారు. అందరితో కలివిడిగా చిరిగిన వ్యక్తి మరణించాడు అన్న వార్త వినగానే కొంతమంది సన్నిహితులు నిర్ఘాంత పోయారు. జరిగిన ఈ సంఘటన తో గ్రామంలో విషాద వాతావరణం అనుకుంది. మృతుడు వద్ద కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఈ దృశ్యాన్ని చూసిన వారు కంటతడి పెట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శవ పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం సర్వజన ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై ఎస్ఐ రఘునందన్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

బాధితులను అన్నివిధాలుగా ఆదుకుంటాం

మంత్రి డా.సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : నువ్వలరేవు - మంచినీళ్లపేట మధ్య నిర్మించిన వంతెన వలన ఇళ్లు కోల్పోయిన బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్రమత్స్య, పశు సంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. గురువారం నిర్వాసితుల సమక్షంలో ఇళ్ల స్థలాలను పరిశీలించారు. అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేయాలని తహశీల్దార్ అప్పలస్వామికి తెలిపారు. ఆయనతోపాటు సర్పంచ్ రఘు, ఎంపిటిసి ముకుంద, పిఏసిఎస్ అధ్యక్షులు మధు, గ్రామస్తులు దేవాలు ఉన్నారు.

విద్యార్థులు లక్ష్యాలను ఏర్పరుచుకోవాలి

విశాలాంధ్ర-నరసన్నపేట: విద్యార్థులు చదువులో రాణించాలంటే ముందుగా లక్ష్యాలను ఏర్పరుచుకోవాలని ప్రజాపిత బ్రహ్మకుమారీస్ అన్నారు. గురువారం స్థానిక మారుతీనగర్-2వ వీధిలో వున్న శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్‌లో 8వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు మాజీ ఛీఫ్ సూపరెండెంట్, కె.వెంకటరావు ఆధ్వర్యంలో బ్రహ్మ కుమారీస్ పరీక్షల సమయంలో భయాందోళనలు లేకుండా చేయటంపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా ధైర్యాన్ని, ఆత్మస్థైర్యంతో పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర్ర సత్యన్నారాయణ, పాగోటి లక్ష్మీ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీనగర్ పాఠశాల విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర-ఆమదాలవలస: పట్టణంలో గల లక్ష్మీ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్ పంపిణీ జరిగింది. వైసిపి పట్టణ ముఖ్య నేతలు దుంపల శ్యామల రావు మరియు వె%శీ%కుబాబు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రభుత్వం తరపున విద్యార్థులకు ట్యాబ్‌లను అందించారు. విద్యాభ్యాసన ప్రక్రియలో అన్నివిధాల సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకునేందుకు ప్రభుత్వం వీటిని ఉచితంగా సరఫరా చేసిందని వారు తెలిపారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని ఆలవరుచుకునేందుకు ఈ ట్యాబు లు అత్యంత ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు అన్ని వాచకాల వివరాలు క్లుప్తంగా పొందుపరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజల పక్షపాతి విశాలాంధ్ర



విశాలాంధ్ర-పలాస : బడుగ బలహీన వర్గాల సమస్యలను వెలుగులోకి తెచ్చి ప్రజల పక్షపాతిగా విశాలాంధ్ర దినపత్రిక పనిచేస్తుందని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. గురువారం మంత్రి కార్యాలయం ప్రగతి భవన్‌లో విశాలాంధ్ర క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర దినపత్రిక అనేక సమస్యలను వెలుగులోకి తెచ్చి పరిష్కరించే దిశగా పని చేస్తుందని, గత 72 సంవత్సరాలుగా నిరాటంకంగా వెలువడుతున్న పత్రికని కొని యాడారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు హనుమంతు వెంకటరావు, పిఏసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరమణ(చిట్టి), రాము, కమల, పిసి సెంటర్ ఇన్‌చార్జీ మహారణలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం మేఘవరం పంచాయతీ లో కల, పాతమేఘవరం, చిధపానవానిపేట గ్రామాలకు సంబంధించి జగనన్న ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి కొళాయిలు ప్రతి ఇంటికి త్రాగునీరు పాత మేఘవరం గ్రామంలో వాటర్ ట్యాంక్ మరియు పైప్ లైన్ పనులకు సర్పంచ్ సునీతశ్రీనివాసరెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28 లక్షల రూపాయలతో, ప్రతి ఇంటికి తాగు నీరు కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని అన్నారు. ఈ క్రమంలో మేఘవరం ఎంపీటీసీ, సూరాడ రాజారావు, వైస్ సర్పంచ్ మంకు సింహాచలం మరియు వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామ సచివాలయం సిబ్బంది, వలంటీర్లు, గ్రామ పెద్ద ,గ్రామపెద్దలు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధి వైసీపీ ప్రభుత్వ ధ్యేయం

మంత్రి డా.సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర -వజ్రపుకొత్తూరు: మత్స్యకారు గ్రామాలు అభివృద్ధి చేయడమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మంచినీళ్లపేటలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ మంచినీళ్లపేట- నువ్వలరేవు గ్రామాల మధ్య నిర్మించిన జెట్టి త్వరలో హార్బర్‌గా మారుస్తామని అన్నారు. నాడు నేడు పనుల కోసం సుమారు 80 లక్షల రూపాయలు మంజూరు చేశామని, మత్స్యకార భరోసా 10వేల రూపాయలు చొప్పున్న ప్రతి మత్స్యకారుడు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే వలలు, తెప్పలు, డీజిల్ సబ్సిడీ ప్రభుత్వం అందించిందన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వంక సత్యరాజు, వైస్ ఎంపిపి వంక రాజు, మండల పార్టీ అధ్యక్షులు వి.గురయ్యనాయుడు, హనుమంతు వెంకటరావు, జెడ్‌పిటిసి వైస్ చైర్మన్ పాలిన శ్రీనివాసరావు, పిఎసిఎస్ అధ్యక్షులు మధు, శంభురావు, హేమంత్‌లు పాల్గొన్నారు.

27 రోజులుగా మంచినీరు సరఫరా బంద్... ఇబ్బందుల్లో ప్రజలు

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 25వ వార్డులో అప్పుడే దాహం కేకలు వినిపిస్తున్నాయి. ప్రజా సమస్యలు 24 గంటల్లో పరిష్కారించాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రవేశ పెట్టిన సచివాలయం వ్యవస్థ అధికారులు కనీసం కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 14వ సచివాలయం పరిధి గోరువీధిలో దాహం కేకలు వినిపిస్తున్నాయి. ఈ వీధికి 24 రోజుగా మంచినీటి కోళాయిలు నిలిచిపోయాయని, దీంతో ప్రజలు మంచినీటి అనేక ఇబ్బందులు పడుతూ మంచినీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకుంటున్నారు. అధికారులకు ఎన్ని వినతిపత్రాలు అందజేసినా పట్టించుకోవడం ప్రజలు వాపోతున్నారు. సచివాలయం అధికారులు ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు ఉంటారో తెలియని పరిస్థితి ఇక్కడ ఉందని, ఎప్పుడు సచివాలయానికి వెళ్లి సచివాలయం అధికారులు ఉండడం లేదని స్థానికులు వాపోతున్నారు. సచివాలయం సిబ్బంది సంక్రాంతి మామూళ్లు వసూళ్లలో బీజీగా ఉన్నారని, అందుకే నెల రోజులైనా తమ సమస్యలు పట్టించుకోవడం గోరివీధి ప్రజలు ఆరోపిస్తున్నారు. స్థానిక కౌన్సిలర్‌కు విన్నంచినా ఫలితం లేకపోతుందని ప్రజలు పోతున్నారు. స్థానిక అధికారుల్లో అవినీతి, నిర్లక్ష్యం పెరిగిపోయిందని, మంచినీటి కోసం నెలరోజులుగా ఇబ్బందులు పడుతుంటే కనీసం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లాకలెక్టర్, పలాస మున్సిపల్ కమిషనర్‌లు స్పందించి మంచినీటి కొళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

నేడు సచివాలయ సిబ్బందితో ఎమ్మెల్యే శాంతి సమీక్ష

విశాలాంధ్ర-హిరమండలం : మండలకేంద్రమైన హిరమండలం మేజర్ పంచాయతీ లోని కృష్ణ వేణి కల్యాణ మండపం లోనశుక్రవారం 12 గంటలనుంచి మండల వైయస్సార్ పార్టీ నాయకులుతోకలిసి పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు రెడ్డి శాంతి హిరమండలంలోని 13 సచివాలయాల కన్వీనర్లతో సచివాలయాల వాలంటీర్లతో, సచివాలయ సిబ్బందితో మండల విస్తృతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించబడునని మండలం వైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల, రామకృష్ణ, పిఏసి ఎస్ అధ్యక్షులు ఎవి సురేష్ లు తెలిపారు.పతీ ఒక్క వైస్సార్సీపీ కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ హోదాలో ఉన్నవారు హాజరు కావాలసిందిగా పిలుపునిచ్చారు.

మండలాల్లో పెండింగ్ సమస్యలను సత్వరం పరిష్కరించాలి

డ్వామా పీడీ జీవి చిట్టి రాజు

విశాలాంధ్ర-శ్రీకాకుళం : మండలాల్లో ఉన్న ఉపాధ్యాయుని పథకం కార్యాలయాల్లో పెండింగ్ పనులు, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు జీవి చిట్టి రాజు సిబ్బందిని ఆదేశించారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండలాలకు చెందిన ఏపీవోలు, ఈసీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏపీడీలు, ఇతర ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి జీవి చిట్టి రాజు మాట్లాడుతూ, అన్ని మండలాల్లోనూ వివిధ సాంకేతిక కారణాల వల్ల కొందరు కూలీలు పనిచేసిన వేతనం వారి ఖాతాలో జమ కావడం లేదని, వీటిని స్పెషల్ డ్రైవ్ చేపట్టి నేటి సాయంత్రంలోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. జాబ్ కార్డ్ తో పాటు లబ్ధిదారుడి బ్యాంకు ఎకౌంటులకు ఆధార్ కార్డు అనుసంధానం చేసే కార్యక్రమాన్ని తక్షణం పూర్తి చేయాలన్నారు. ఈ విషయమే పదేపదే సిబ్బందిని పలుమార్లు ఆదేశించినప్పటికీ స్పందించకపోవడం పట్ల పిడి ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు సిబ్బంది ఈ అంశంపై ఇప్పటికి పెద్దగా దృష్టి సారించడం లేదని, అటువంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. డిమాండ్ ఇచ్చిన వారు మాత్రమే పనికి రావాలని, ఎన్ ఎం ఎం ఎస్ యాప్ ద్వారా ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేతనదారులు పనిచేస్తున్న పని ప్రదేశం ఫోటోలు పంపించాల న్నారు. గరిష్ట వేతనం రూ. 257 వచ్చే విధంగా పనులు చేపట్టాలని, ఇందులో రాజీ లేదన్నారు. లేబర్ బడ్జెట్ తయారుచేసిన మేరకు పనుల అంచనాలు వేసి తక్షణం పంపించాలని పేర్కొ న్నారు. హౌసింగ్ తొంభై పనిదినాలు యొక్క చెల్లింపులు వేగవంతం చేయాలన్నారు. 75% జాబ్ కార్డుదారులకు 100 రోజులు ఉపాధి కల్పించాలని స్పష్టం చేశారు. ప్లాంటేషన్ పనుల్లో భాగంగా పోయిన మొక్కలు స్థానంలో కొత్త మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తిచేసి జనవరి 5వ తేదీలోపు అందుకు సంబంధించిన ఫోటోలను పంపించాలని నిర్దేశించారు. క్షేత్రస్థాయిలో వచ్చిన సమస్యలను మండలాల్లోనే పరిష్కరించాలని, జిల్లా స్థాయి వరకు వాటిని రాకుండా చూసుకోవలసిన బాధ్యత మండల స్థాయి సిబ్బంది దేనని అన్నారు. నీ మాట తీరు, పనితీరు సక్రమంగా ఉండాలని ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన సహించేది లేదని స్పష్టం చేశారు. జిల్లా కార్యాలయం నుండి వచ్చిన ప్రతి సమాచారాన్ని ప్రోగ్రాం అధికారులైన ఎంపీడీవోలకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ మేనేజర్ స్వరూప రాణి, సూపరిండెంట్ ఎం.రవి కుమార్, ప్లాంటేషన్ మేనేజర్ శ్యామల, సూపర్వైజర్ జి రామచంద్ర రావు, కిరణ్, మన్మధరావు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

డిజిటల్ విధానంలో విద్యాబోధన : ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేందుకు సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యను అందుబాటులోకి తీస్తున్నారని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వం రావు, జెడ్‌పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. గురువారం మండలంలోగల జర్జంగి జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో సర్పంచ్ అన్నెపు సుశీల ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థినివిద్యార్థులకు వారు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద పిల్లలందరూ ఇంగ్లిష్ మీడియంలో చదువుకోవాలన్నదే ముఖ్యమంత్రి జగన్ ఆశయమన్నారు. దానికి అనుగుణంగా విద్యారంగంలో వినూత్న మార్పులు తెస్తున్నార న్నారు. దేశ చరిత్రలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఘనత ఆయన దేనన్నారు. విద్యార్థులు కూడా బాగా చదువుకుని రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అన్నెపు తులసీబాయ్, వైకాపా నాయకులు అన్నెపు రామారావు, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, మండల విద్యాశాఖాధికారి సీహెచ్. గోవిందరావు, సర్పంచ్‌లు పేడాడ వెంకటరావు, హనుమంతు గోవిందరావు, వాన అసిరినాయుడు, మెండ జగన్, సింగుపురం వినోద్, గ్రామ వలంటీర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో రాణించిన ఎం.సున్నపల్లి విద్యార్థులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం లింగుడు పంచాయితీ ఎం సున్నా పల్లి ఎంపీ యూపీ పాఠశాలకు చెందిన విద్యార్థులు క్రీడా పోటీల్లో రాణించారు. టెక్కలి మరియు పాతపట్నం నియోజకవర్గాల జోన్-2 పరిధిలో నిర్వహించిన పోటీలలో బహుమతులు గెలుచుకున్నారు. విద్యార్థులు బహుమతులు సాధించడం పట్ల, మండల వైస్ ఎంపీపీ నక్క భీమారావు చింతామణి, లింగోడు పంచాయితీ సర్పంచ్, నారాయణరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పిఇటి రాజులురెడ్డి, పాఠశాల విద్యార్థుల కమిటీ ఛైర్మన్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించాలి : మంత్రి సీదిరి

విశాలాంధ్ర-మందస : సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలందరికీ చేరడమే లక్ష్యంగా సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పని చేయాలని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. గురువారం మందస ఎంపిడివో కార్యాలయం ఆవరణలో సచివాలయం కన్వీనర్లు, సిబ్బంది, వాలంటీర్లుతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు ప్రజలకు అన్ని వేళల అందుబాటులో ఉంటూ సమన్వయంతో పని చేయాలని అన్నారు. ప్రతి సచివాలయానికి ఇద్దరు పురుషులు, ఒక మహిళా సచివాలయ కన్వీనర్లను నియమించి వారిని సచివాలయాలకు అనుసందానం చేశామని అన్నారు. జనవరి 3వ వారంలో ప్రతి వాలంటీరు కింద ఇద్దరు గృహసారధులను నియమించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పలాస నియోజకవర్గం పరిశీలకులు సూర్యనారాయణ, రాజు, మందస ఎంపిపి డొక్కరి దానయ్య, జెడ్‌పిటిసి సవర చంద్రమ్మ, మండల పార్టీ అధ్యక్షులు అగ్గున్న సూర్యరావు, వైస్ ఎంపిపిలు సీర ప్రసాద్, కొర్నాన ఆదినారాయణ, తహశీల్దార్ బి.పాపారావు, ఎంపిడివో తిరుమలరావులు పాల్గొన్నారు.

నాణ్యతతో అభివృద్ధి పనులు చేపట్టాలి

విశాలాంధ్ర-కాశీబుగ్గ : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు, రోడ్లు, కాలువలు నిర్మాణాలు నాణ్యతతో చేపట్టాలని పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. గురువారం పురుషోత్తపురంలో నిర్మిస్తున్న రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతతో పనులు చేపట్టాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. ఆయనతో పాటు కమిషనర్ టి.రాజగోపాలరావు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

నేడు ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై ప్రత్యేక 'స్పందన'

విశాలాంధ్ర-సోంపేట : కనీస మద్దతు ధరకు ఖరీఫ్ ధాన్యం కొనుగోలు మీద ప్రత్యేక స్పందన కార్యక్రమం శుక్రవారం మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు తహశీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి పర్యవేక్షణ బృందం తహశీల్దార్, మండల వ్యవసాయాధికారి, పౌరసరఫరాల ఉప తహశీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరిస్తారు. రైతులకు రైతు భరోసా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు సిబ్బంది గాని, కొనుగోలు కేంద్రాల సిబ్బందికి తూకం బ్రిడ్జి, ధాన్యం మిల్లులు వద్ద ఎటువంటి ఇబ్బందులు పెట్టకూడదని సూచించారు. మండల వ్యవసాయాధికారి, సిఎస్‌డిటి గురు వారం స్థానిక ధాన్యం మిల్లులను సందర్శించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-సోంపేట : మండలం జింకిభద్ర గ్రామ పంచాయతీలో యత్త చెరువులో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా అభివృద్ధి పనులకు గురువారం సోంపేట ఎంపిపి డాక్టర్ నిమ్మన దాసు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు సర్పంచ్ తామాడ పద్మావతి శేఖర్, వార్డు మెంబర్లు, పెద్దకోట అనంత్, పోకల బాబూరావు, తామాడ సూరి, లక్ష్మీనారాయణ, రాజు, లక్ష్మణరావు, పోకల వెంకటరావు, బత్తుల షన్ముఖరావు, అజయ్, ఫీల్డ్ అసిస్టెంట్ తామాడ జానకి, ఉపాధిహామీ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదు

విశాలాంధ్ర - బూర్జ : ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉండాలని, ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని ఏ.పి.పేట సర్పంచ్ కొరికాన సీతా రామ రాజు అన్నారు. గురువారం ఏ.పి.పేటలో జేమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్లీ కరోనా వైరస్ సోకె ప్రమాదం ఉందని గతంలో వలే మాస్కులు ధరించి, సేనాటేజ్ వ్రాసుకొని, వేడి నీళ్ల తాగుతూ ప్రత్యక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జేమ్స్ డాక్టర్ ప్రవీణ్ 58 మందికి వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఓ రాంబాబు, దేవాడ శ్రీనివాస్ తదీ తరులున్నారు.

రీ సర్వే వేగవంతం చేయాలి

సిసిఎల్ఏ జి.సాయిప్రసాద్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లాలో చేపడుతున్న రీసర్వే మరింత వేగవంతం చేయాలని భూ పరిపాలన ప్రధాన కమీషనర్ జి.సాయిప్రసాద్ జిల్లా కలెక్టర్లను కోరారు. రీసర్వేపై జిల్లా కలెక్టర్లతో భూపరిపాలన ప్రధాన కమీషనర్ గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విభాగాల వారీగా సిబ్బందిని నియమించాలని, తద్వారా వేగవంతం కాగలదని ఆయన సూచించారు.జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ మాట్లాడుతూ జిల్లాలో రీ సర్వే వేగవంతం చేస్తున్నామని, సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, భూసర్వే మరియు రికార్డుల శాఖ సహాయ సంచాలకులు కె.ప్రభాకరరావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని ప్రజలు కోరుకుంటున్నారు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ప్రజలు తెలుగుదేశం ప్రభుత్వం రావాలని కోరుకున్నారని, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కార్యదర్శి జీరు బీమారావు, రెడ్డి అప్పన్న అన్నారు. గురువారం సాయంత్రం జగన్నాథపురం పంచాయతీలో ఇదేం కర్మ ఈ రాష్టానికి నిర్వహించారు..ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రతీ ఇంటికి తిరిగి ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. చంద్రబాబు నాయుడు పరిపాలనను ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కార్య్ర కమంలో, మండల ముఖ్యనాయకులు, యువ నాయకులు, పాలతలగాం పంచాయతి నాయకులు, కార్యకర్తలు మరియు తెలుగుయువత, ఐటిడిపి, కింజరాపు యువదళం సభ్యులు పాల్గొన్నారు.

రైస్ మిల్లు కార్మికుల వేతనాలు సవరించాలి

విశాలాంధ్ర - మందస : మందసలో రైస్‌మిల్లు కార్మికుల వేతనాలు సవరణ కోసం చర్యలు తీసుకోవాలని పలాస ఆర్డీవోకు గురువారం మందస మండల రైస్ మిల్లు కార్మికులు వినతిపత్రం అందజేశారు. చట్టపరంగా ఎటువంటి హక్కులు అమలు చేయని యాజమానులు కూలీ రేట్లు కూడా సరైన రీతిలో పెంచడం లేదని తెలిపారు. ప్రభుత్వం, అధికారులు జోక్యం చేసుకొని కార్మికులకు వేతనాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని, పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని, బోనస్ ఇవ్వాలని వినతిలో కోరారు. కార్యక్రమంలో సిఐటీయు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, మందస మండల కమిటీ కార్యదర్శి కె.కేశవరావు, కె.బాలక్రిష్ణ, కె.కృష్ణారావు, ఎం.ధర్మారావు, బి.మల్లేసు, పి.కూర్మారావు, ఎన్.లచ్చయ్యలు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థలో డిజిటల్ విప్లవం

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయసాయిరాజు

విశాలాంధ్ర - కవిటి : విద్యార్థులకు ట్యాబులు అందించడంతో విద్యా విధానంలో డిజిటల్ విప్లవం తీసుకొచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిదే అని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయ ఇచ్చాపురం నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని ఆర్.బెలగాం, మాణిక్యపురం, రాజపురంలోని ఏపీ మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో ట్యాబులు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో డిజిటల్ విప్లవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని అన్నారు. విద్యార్థుల తల రాతలు మారాలంటే చదువు అనే ఒక ఆస్తి ద్వారా మారుతుంది అనే ఆలోచన చేసిన ముఖ్యమంత్రి విద్యార్థులు మరింత మెరుగ్గా చదువుకునేందుకు ట్యాబులు అందజేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడు తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కడియాల పద్మ మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ బెలగాం సర్పంచ్ ప్రతినిధి మద్దిలి ఈశ్వరరావు,రాజపురం, మాణిక్యపురం గ్రామాల సర్పంచులు సనపల జానకిరావు,లలితా సాహు, ఎంఈఓ ధనుంజయ మజ్జి, పి ఏ సి ఎస్ డైరెక్టర్ ఎన్ని అశోక్, ఎలమంచి నీలయ్య, వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగతిలో :

మండలంలోని జగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం వైస్ ఎంపీపీ పూడి నేతాజీ చేతుల మీదుగా 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు అన్ని కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అర్జునుడు, ఉపాధ్యాయ సిబ్బంది, మాజీ సర్పంచ్ పిరియా వెంకటరమణ, గ్రామస్తులు పూడి వెంకటేశ్వర రావు, పూడి బాలయ్య, దిక్కల బాబురావు,పి ఎం సి చైర్మన్ భావన నూకరాజు పాల్గొన్నారు. మండలం లోని ముత్యాల పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ కాయ దమయంతి భీమసేన్ చేతుల మీదుగా విద్యార్థులకు ట్యాబ్ పంపిణీ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులకల శ్రీ రాముమూర్తి, ఉప సర్పంచి పాతిన చంద్ర శేఖర్, ఉపాధ్యయులు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బల్లెడ లక్ష్మమూర్తి, విద్యార్థులు తల్లి తండ్రులు, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

ఆహార ఉత్పత్తుల తయారీకి అధిక ప్రాధాన్యం

ఏపీఎం పైడి కూర్మారావు

విశాలాంధ్ర - ఆమదాలవలస : మహిళా స్వయం శక్తి సంఘాలలో తీసుకున్న రుణాలను సక్రమముగా వినియోగించుకొని జీవనో పాదులను మెరుగు పరచుకుంటున్న ఫుడ్ ప్రాసెసింగ్ (ఆహార ఉత్పత్తుల తయారీ) యూనిట్ లను చేస్తున్నవారికి సీడ్ క్యాపిటల్ కింద 40000 రుణము మంజూరు చేయబడినట్లు వైయస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరి శ్రమలో గల అవకాశాల గురించి ట్రైనర్ మోహన్ కుమార్ వివరించారు ఇప్పటికే స్థాపించి ఉన్న యూనిట్లను అప్గ్రేడ్ చేయడానికి లేదా కొత్త ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ని స్థాపించడానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాల గురించి రాయితీల గురించి వివరించారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను బ్రాండింగ్ మరియు మార్కెటింగ్ చేయడానికి గల అవకాశాలను సూచించారు. మీరు చేస్తున్న ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన పెట్టుబడి సహాయం కింద గ్రామ సంఘాల ద్వారా శ్రీనిధి మరియు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు మంజూరు చేస్తామని తెలిపారు. జనవరి 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మీరు తయారు చేస్తున్న డోక్రా ఉత్పత్తుల ఎగ్జిబిషన్ కం సేల్ శ్రీకాకుళంలో నిర్వహిస్తున్నట్లు ఏపిఎం తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో బూర్జ ఏపిఎం రాము లక్ష్మీనరసింపేట ఏపిఎం రవిరాజు తో సహా మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ధనలక్ష్మి, కోశాధికారి రేణుక, కార్యదర్శి వేనమ్మ, అకౌంటెంట్ కళ్యాణి ,డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్, క్లస్టర్ కోఆర్డినేటర్లు తోపాటు లబ్ధిదారులు హాజరయ్యారు.

శవ రాజకీయాలు వైసీపీకే చెల్లుతుంది : టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - పలాస : కందుకూరులో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు నిర్వహించిన బహిరంగ సభలో 8 మంది మృతి చెందిన ఘటన చాలా తమకు కలచి వేసిందని, దీనిపై టీడీపీ కుటుంబ సభ్యులు దిగ్భ్రాంతి చెందుతుంటే మరో వైపు వైసీపీ మంత్రులు, నాయకులు శవ రాజకీయాలు చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠలరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలాస టీడీపీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కందుకూరు ఘటనపై టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఎంతో బాధ పడ్డారని, మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి 23 లక్షల చొప్పున్న ఎక్స్‌గ్రేషియా ప్రకటించారని, గాయాలపాలైన వారికి నష్టపరిహారం చెల్లించడంతో పాటు వారికి పూర్తిగా నయం అయ్యే వరకు టీడీపీ బాధ్యత తీసుకుంటుందన్నారు. రాష్ట్ర మంత్రి డా.సీదిరి అప్పలరాజు చంద్రబాబునాయుడు జాతీయ స్థాయిలో ప్రచారాలు చేసుకోవడానికి, కుట్ర పన్ని 8మందిని బలి తీసుకున్నారని చేసిన వ్యాఖ్యాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మంత్రి అప్పలరాజు మానసిక స్థితి బాగులేకపోవడం వల్లే ఇటువంటి వ్యాఖ్యాలు చేస్తున్నారని అన్నారు. వైసీపీకి శవ రాజకీయాలు చేయడం అలవాటుగా మారిపోయిందని విమర్శించారు. సమావేశంలో లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి క్రిష్ణారావు, టంకాల రవిశంకర్, బి.నాగరాజు, అంబటి కృష్ణమూర్తి, పి.మల్లేసులు పాల్గొన్నారు.

విద్యకు అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర - బూర్జ : ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి విద్యా రంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని ఎం.పి.పి. కర్ణేన దీప అన్నారు. గురువారం కె.కె.రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లను ఆమె చేతులు మీదగా పంపినీ చేశారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు చదువు నేర్పిస్తే, తల్లి తండ్రులు పిల్లలకు సంస్కారం నేర్పించాలన్నారు. ఈ ట్యాబ్ లను వినియోగించుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకొనేలా తయారు చేయాలన్నారు. జెడ్.పి.టి.సి. సభ్యులు బేజ్జిపురం రామా రావు మాట్లాడుతో విద్య పేదరికానికి అడ్డు రాకూడదనే ఉద్దేశంతో విధ్యార్థులకు జగనన్న ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలను కల్పించి అనేక పథకాలను అందించి కార్పొరేట్ విద్యా సెంస్థలకు ధీటుగా మార్చారన్నారు. ఔట్ సోర్సింగ్ రాష్ట్ర డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, సర్పంచ్ కొరికాన సీతారామ రాజు మాట్లాడుతూ తల్లి తండ్రులు పిల్లల పట్ల తల్లి తండ్రులు బాధ్యత కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం పద్మావతి, గ్రామ పెద్దలు కోరికను వెంకటరావు, కోరికను అప్పల నాయుడు, కొరికాను శ్రీకాంత్,కత్తెర అశోక్, బంక లక్ష్మీ నారాయణ నాయుడు, విద్యకమిటీ చేర్మన్ గూన రమణమ్మ, వైస్ చర్మెన్ సుదర్శన్ ఉపాధ్యాయులు ఉన్నారు.

తుంగపేటలో 'ఇదేమి ఖర్మ మన రాష్టానికి'

విశాలాంధ్ర - పొందూరు : మండలం తుంగపేట గ్రామంలో సర్పంచ్ పప్పల వేణుగో పాల్ ఆధ్యక్షతన జరిగిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు కూన రవికుమార్ పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను, వివరించారు. పెరిగిన ధరలు పెంచిన విద్యుత్ ఆర్టీసీ చార్జీలు మోత, ఇష్ట రాజ్యంగా ఇసుకధరల పెంపుపై మహిళలు గ్రామస్తులు రవికుమార్ ముందు ఆవేదన వ్యక్తం చేసారు. వాడ వాడాలా మహిళలు రైతులు సమస్యలపై ఏకరువు పెట్టారు. వైసీపీ పాలనలో తాము తీవ్రంగా నష్ట పోతున్నామని రైతులు బాధను వ్యక్తం చేసారు. కష్టాలు చవిచూపిస్తున్న సర్కారుని ఓడించాలని గ్రామ ప్రజలు ముక్తకంఠంతో నినాదాలు చేశారు. దుస్తుల పాలన తుద ముట్టించేంతవరకు పోరాడి తీరుతాం సాధించు తీరుతామంటూ పోరెత్తిన నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు కూన రవికుమార్, నాయకులు కూన సత్యనారాయణ, గాడు నారాయణరావు, బలగ శంకర బాస్కర్, సీపాన శ్రీరంగనాయకులు, అన్నెపు రాము, వందాన మురళి, చింతాడ వాసుదేవరావు, బాడాన గిరి, బి. ప్రసాద్. వి. వాసు, ఎం. తవిటినాయుడు, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త వైసీపీ గెలుపు కోసం కృషి చేయాలి

ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : ప్రతి కార్యకర్త వైసీపీ గెలుపుకోసం కృషి చేయాలని ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. ఆయన స్థానిక మండల పరిషత్ కార్యాలయ అవరణలో గ్రామ వలంటీర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలతో జరిగిన సమావేశంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి సచివాలయ వరిధిలో ముగ్గురు కన్వీనర్‌లను నియమించి పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని కోరారు. గ్రామ వలంటీరులు ప్రజల సమస్యలు పరిష్కారం కోసం కృషిచేసి వైసీపీ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్ళి ప్రతి కుటుంబంకు లబ్ధి చేకూర్చాలని కోరారు. రాబోవు ఎన్నికలలో వైసీపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యాక్షుడు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారామక్రిష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు కవిటి రామరాజు, గురువెళ్ళి కేశవరావు, కాళ్ళ సంజీవరావు, గద్దవలస నాగభూషణరావు, షేక్ రాజు, బమ్మిడి గణపతి, బి. ఎల్లయ్య, నేతింటి అప్పలస్వామి పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్‌ల జాబితా సిద్ధం...?

పలువురు సర్పంచ్‌లు, వారి ప్రతినిధులకు స్థానం

విశాలాంధ్ర - కొత్తూరు : వైస్సార్ కాంగ్రెస్ అధినేత, సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి పార్టీ పరంగా గ్రామ సచివాలయా కన్వీనర్‌ల జాబితా లను రూపొందించినట్లు విశ్వాస నియా సమాచారం పార్టి పటిష్టత కోసం ప్రతీ సచివాలయ పరిధిలో ముగ్గురు కన్వీనర్‌లను నియమించాలన్న అధినేత ఆదేశాలు ను అనుసరించి ఎమ్మెల్యే శాంతి సదరు జాభితా లను రూపొందించి నట్లు సమాచారం, ఇలా నియమించిన కన్వీనర్‌లతో నియోజకవర్గం లోని అయిదు మండలాల్లో సమావేశాలు ఏర్పాటు కు సన్నాహాలు జరుగుతున్నాయి, ఈ నెల 30తేదీ న ఎల్.ఎన్. పేట, హిరమండలం, మెలియపుట్టి, పాతపట్నం మండలాల్లో ("ఆయా మండల కేంద్రాల్లో) సదరు సచివాలయ కన్వీనర్ లతో ఎమ్మెల్యే రెడ్డి శాంతి సమావేశాలు నిర్వహించి వారి విది విధానాలు ను వివరిస్తారు 31 తేదీ న ఉదయం కొత్తూరు మండలం లో సచివాలయ కన్వీనర్ ల సమావేశం నిర్వహిస్తారు. ఇక కొత్తూరు మండలం లో సచివాలయా కన్వీనర్ ల నియామకాల్లో ప్రస్తుత ఆ పార్టీకి చెందిన సర్పంచ్ లు, లేదా సర్పంచ్‌ల ప్రతినిధులుకు చాలా వరకు.. స్థానం దక్కినట్లు విశాలాంధ్ర కు విశ్వసనీయ సమాచారం, వీరు కాకా ఆ పార్టీ కి చెందిన గ్రామస్థాయి ముఖ్య నేతలకే సచివాలయా కన్వీనర్‌ల నియామకాల్లో ఎమ్మెల్యే శాంతి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిసింది.

కన్వీనర్ల సమావేశాన్ని విజయవంతం చేయండి

ఎంపీపీ ప్రతినిధి ఉదయ్ కుమార్

విశాలాంధ్ర - మెళియాపుట్టి : మెళియాపుట్టి మండల కేంద్రంలో గల కమలా కళ్యాణ మండపంలో శుక్రవారం ఉదయం జరగనున్న సచివాలయ కన్వీనర్ల సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్ కుమార్ తెలిపారు. గురువారం నాడు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సచివాలయ కన్వినర్లతో అవగాహనా సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతితో పాటు పరిశీలకులుగా ఎమ్మెల్సీ పి వి సూర్యనారాయణ రాజు వస్తున్నారని, కమలా కళ్యాణ మండవంలో జరిగే ఈ సమావేశానికి మండల వైస్సార్సీపీ పార్టీ సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ హెూదాల్లో ఉన్న పార్టీకి చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు, నూతనంగా ఎన్నికైన కన్వినర్లు, వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రైల్వే లైన్ ఏర్పాటుకు భూముల ఇవ్వండి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం మూలపేటలో నిర్మించనున్న భావనపాడు గ్రీన్ఫీల్డ్ ఎయిర్పోర్ట్ కు సంబంధించిన రైల్వే లైన్ ఏర్పాటుకు భూములు అప్పగించాలని తాసిల్దార్ చలమయ్య గురువారం రైతులను కోరారు. నౌపడ పంచాయతీ కూర్మనాద పురం గ్రామంలో, గ్రామస్తులు రైతులతో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ పోర్టు నిర్మాణ ప్రాంతం నుంచి కూర్మనాథ పురం, యామాలపేట గ్రామాల పొలాలు మీదుగా దండు గోపాలపురం వరకు రైల్వే లైన్ ను ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు. దీని నిర్మాణానికి సేకరించనున్న వ్యవసాయ భూముల వివరాలను ఇప్పటికే ప్రభుత్వం నోటిఫికేషన్లో వెలువరించిందన్నారు. నోటిఫికేషన్ ప్రకారం రైతుల భూములు ఇచ్చి సహకరించాలని కోరారు. ప్రభుత్వం మెరుగైన నష్ట పరిహారం అందిస్తుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుధాకర్, వైస్ సర్పంచ్ వాడరేవు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ వాహనాలు వేలం

విశాలాంధ్ర - ఆమదాలవలస : గత ఏడాది నాటుసారా మరియు బ్రాందీ తరలిస్తుండగా పట్టుబడిన 4 (నాలుగు) ద్విచక్ర వాహనాలకు, గురువారం ఆమదాలవలస స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ స్టేషన్లో బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వాహన వేలంపాటలో 12 మంది వ్యక్తులు పాల్గొని బిడ్ అమౌంట్, అప్సెట్ వాల్యూ, గ్రోత్ వాల్యూ, జీయస్టీ లతో కలిపి మొత్తం 76,346.00 రూపాయలకు వాహనాలను దక్కించు కున్నారని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.సునీల్ కుమార్ తెలియజేశారు. ఈ వేలంపాటలో శ్రీకాకుళం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సర్కిల్ అధికారి ఎస్ .నాగేశ్వరరావు పరిశీలన అధికారిగా పాల్గొన్నారు. అధిక మొత్తంలో పాడిన వారికి వాహనాలను అందించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వేలంపాట దారులు పాల్గొన్నారు.

మాజీ వైస్ ఎంపీపీకి శంకర్ పరామర్శ

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : రూరల్ మండలం లివప్పంగిలి గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ గొండు అసిరప్పుడు అనా రోగ్యంతో బాధపడుతు లికిమ్స్‌లి హాస్పిటలో చికిత్స పొందుతూ ఉన్నారని తెలుసుకొని హాస్పిటల్లో శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, శ్రీకాకుళం నియోజకవర్గం టీడీపి యువ నాయకులు గొండు శంకర్ పరామర్శించారు.ఆయనతో పాటు గార మాజీ మండల అధ్యక్షులు గొండు వెంకటరమణమూర్తి తదితరులు ఉన్నారు.

పిఏసియస్ పేరుతో 'అక్రమ' నిర్మాణాలు

పట్టించుకోని 'పంచాయితీ' అధికారులు

విశాలాంధ్ర - నరసన్నపేట : పట్టణంలోని ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు యధేచ్ఛగా జరిగిపోతున్నాయి. లక్షలు విలువ చేసే ప్రభుత్వ స్థలాల్లో వైసిపికి చెందిన సీనియర్ కార్యకర్తలు ఎటువంటి అనుమతులు లేకుండా శాశ్వత నిర్మాణాలు చేస్తున్నా పంచాయితీ, రెవెన్యూ అధికార యంత్రాంగం పట్టించుకోకపోవటం ఆశ్చర్యంగా వుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. స్థానిక పిఏసియస్ భవనం ప్రహరీ గోడ వెనుక భాగంలో మూడు షాపులు పనులు గత పదిహేను రోజుల నుండి జరుగుతున్నా, అధికారులు ప్రేక్షక పాత్ర వహించటం పలు విమర్శలకు దారితీస్తుంది. దీనికి తోడు పిఏసియస్ భవనానికి సంబంధించిన గొడాము నిర్మాణం చేస్తున్నామని, సంబంధిత అధికారులతో వైసిపి కార్యకర్తలు చెప్పించటం కొసమెరుపు. అంతేకాకుండా భవన నిర్మాణాలు చేస్తే పంచాయితీ అనుమతులు వుండాలని చెప్పే అధికారులు, ఈ అక్రమ నిర్మాణాల పట్ల నోరు మెదపకపోవటం విడ్డూరంగా వుంది. విలువైన ప్రభుత్వ, రెవెన్యూ స్థలాలు సేవ పేరుతో రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలకు ప్రసాదంలా ప్రజా ప్రతినిధులు వంచిపెట్టడం ఎంత వరకు సమంజసమని వైసిపికి చెందిన కొంతమంది కార్యకర్తలే ప్రశ్నిస్తున్నారు. అయిన వారికి ఆకులు, కాని వారికి కంచాలు అనే సామెత చందాన ఇలా ప్రభుత్వ భూములను, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలకు పార్టీ అధిష్టానం మంజూరు చేస్తే, గత కొన్ని సంవత్సరాల నుండి వైసిపి పార్టీని నమ్ముకొని, 108మాదిరిగా సేవలందిస్తున్న సీనియర్ కార్యకర్తలు, నాయకుల పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. నిన్న కంబకాయ జంక్షన్‌లో, నేడు పిఏసియస్ భవనం వెనుక షాపింగ్ కాంప్లెక్స్‌లను అక్రమంగా నిర్మించటం పట్ల అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

విఫర్‌నీడీ సంస్థ ఆర్థిక సాయం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం శివారాంపురం గ్రామానికి చెందిన గొరకల ఉత్తరమ్మకు, అమెరికా కు చెందిన వి ఫార్ నీడి అసోసియన్, ఆర్థిక సహాయం అందించారు. రోడ్డు ప్రమాదం లో నడుముకు కు బలమైన గాయాలు కావటంతో,. ఉత్తరమ్మ ట్రీట్మెంట్ కోసం 10,000 రూ, అదేవిధంగా వల్లే వలస లో గత కొద్ది కాలంగా క్యాన్సర్ తో బాధపడుతున్న మామిడి. సూరమ్మ కు ఆసుపత్రి ఖర్చులకు గాను మరో 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు వి ఫర్ నీడీ సంస్థ చేసిన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మొత్తాన్ని మనబడి అసోసియేషన్, వల్లేవలస సభ్యులు రెడ్డి సూరిబాబు మాష్టారు, గేదెల శివారెడ్డి, విశ్రాంత ప్రధానో పాధ్యాయులు రామినాయుడు, కె. పాపారావు, డి. అభిరామ్ తదితరులు అందించారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన

విశాలాంధ్ర - కవిటి : మండలం లోని కపాసుకుద్ది గ్రామంలో గురువారం చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ ఫర్ స్కీమ్ ఆధ్వర్యంలో ఏపి శాక్స్ సహకారంతో జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సలహా మేరకు అద్వొకేసీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ హెచ్ నాగభూషణరావు మాట్లాడుతూ హెచ్ఐవి వచ్చిన వారిని చిన్న చూపు చూడవద్దని వారిని మానసికంగా శారీరకంగా హింసించ వద్దని వారి పట్ల సానుభూతి చూపించి అన్ని రకాలుగా ఆదుకోవాలని సూచించారు . ఎయిడ్స్ నివారణ అవగాహన తోనే సాధ్యమని తెలిపారు. పిఎసియస్ మాజీ అధ్యక్షుడు శ్రీరాములు మాట్లాడుతూ గ్రామాలలో ఇటువంటి అవగాహన సదస్సుల ద్వారా అలాగే వీధి వీధి లో రక్త పరీక్షలు నిర్వహించటం ద్వారా ఎయిడ్స్ నివారించడం సాధ్యమని దానికి సహాయ సహకారాలు లింక్ వర్కర్ అందిస్తున్నారని తెలియజేశారు. గ్రామ సర్పంచ్ ప్రతినిధి భీమసేన్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఇటువంటి కార్యక్రమాలకు సహకారాలు అందిస్తామని గ్రామాన్ని హెచ్ఐవి రహిత గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోంపేట ఐసీటీసీ కౌన్సిలర్ భూపతి, లింక్ వర్కర్ రవి, సూపర్వైజర్ పి సుధాకర్, గ్రామ పెద్దలు, మహిళలు మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.